సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్

రాజంపేట రూరల్ : దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి హృదయాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రారాజుగా వెలుగొందుతున్నాడని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నాయకులతో కలిసి ఆకేపాటి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జగనన్న కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : జగనన్న ప్రభుత్వంలో బడుగు, బలహీనులకు పెద్దపీట వేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా అన్నారు. పట్టణంలోని మాసాపేట-1 సచివాలయం పరిధిలో నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫయాజుర్ రహిమాన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి అని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కొలిమివీధి సచివాలయంలో శుక్రవారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలా సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు.

ఓబులవారిపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారంటే కచ్చితంగా చేస్తారని ఏపీటీడీసీ డైరెక్టర్


రాజంపేట రూరల్: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

సాయికిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బొమ్మవరం గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : రాష్ట్ర ప్రజలకు గ్రామీణ ప్రాంతాలలో సంక్షేమం ప్రతి గడపకు అందాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అనంతరాజుపేట-1 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిట్వేలి : పేదల ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే ఆనందంగా జీవిస్తారని జగనన్న నమ్మకమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోల్లోపల్లి సచివాలయంలో రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమంతో పేదల జీవితాల్లో వెలుగు

పుల్లంపేట : జగనన్న అధికారం వచ్చాక సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాలలో వెలుగు వచ్చాయని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోనెయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని హరిజనవాడ, అరుంధతివాడ, అలాగే రామసముద్రం గ్రామంలోని అరుంధతివాడ, కుమారునిపల్లె, గొల్లపల్లె గ్రామాలలో సర్పంచ్ నాగాపిచ్చిరెడ్డి, ఎంపీటీసీ మదన్, దుగ్గి సురేష్‌ల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని గ్రామ స్థాయిల్లోనూ చూపుతున్న జగనన్నకు అండగా నిలిచి


ప్రజల సమస్యలు వింటున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు మణి, ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, చుక్కా రెడ్డి, మూగా వెంకట రెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సోపానాలు గ్రామ సచివాలయాలు

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకంగా నిలిచి అభివృద్ధికి సోపానాలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం - 2 సచివాలయ నూతన భవనంతోపాటు చాకిబండ గ్రామ సచివాలయాల నూతన భవనాలను జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శివారెడ్డి, బాబురెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ గౌస్ సాహెబ్, వైస్ ఎంపీపీ ఏజాస్‌అలీఖాన్, సర్పంచ్ నజీ


ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న మైనార్టీలు

ర్‌అహ్మద్, చుక్కా అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, రమణ, సర్పంచులు దామోదర్, జగన్నాథరెడ్డి, అఫ్రోజ్, లోకేశ్వర్‌రెడ్డి, సాదిక్, సజాద్, ఖదీర్, బుర్హాన్‌ఖాన్, జహీర్, శేషారెడ్డి, జయశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలానే చిన్నమండెంలో స్మశాన వాటిక ప్రహరీ గోడను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి

నందలూరు (రాజంపేట) : తెలుగు భాష వికాసానికి తన జీవితాన్ని ఖర్చు చేసిన మహానుభావుడు చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ అని వక్తలు కొనియాడారు. బ్రౌన్ జయంతిని నాగిరెడ్డిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం నిర్వహించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

రాజంపేట : ఆకేపాడు క్రాస్ సింగ్ డాబా వద్ద శుక్రవారం కారు ఢీకొనడంతో కరెంటు స్తంభం నేలకొరిగింది. దీంతో ఈ ప్రాంతంలో కరెంటు సరఫరా నిలిచిపోయింది. కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన కారు స్పాట్ నుంచి వెళ్లిపోయింది. కారు రైల్వే ఇంజనీరుకు సంబంధించినదిగా గుర్తించారు.

నాన్ బెయిలబుల్ వారెంట్లపై సమావేశం

నందలూరు (రాజంపేట) : జూనియర్ సివిల్ జడ్జి కె.లత నాన్ బెయిలబుల్ వారెంట్లకు సంబంధించి నందలూరు కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులతో క్రైమ్ మీటింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 6న జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించాలని తెలియజేశారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

వీరబల్లె (రాయచోటి టౌన్) : పాడి రైతులకు అవగాహన కల్పించి పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని మండల పశు వైద్యులకు పశుసంవర్ధక శాఖ రాయచోటి డీడీ (డిప్యూటీ డైరెక్టర్) మాలకొండయ్య సూచించారు. శుక్రవారం వీరబల్లె మండలం తాటిగుంటపల్లె, కొత్తపల్లె పశువుల ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

వినికిడి యంత్రం అందజేత

రాజంపేట రూరల్ : మన్నూరులో నివసించే సాధిక్ వలికిఏడీ రవికిషోర్ సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ వినికిడి యంత్రాన్ని అందజేశారు.

పంచలోహ కిరీటం బహూకరణ

సిద్దవటం : మాధవరంలో వెలసిన మంగళగౌరీ అమ్మవారికి శుక్రవారం పంచలోహ కిరీటాన్ని పుత్తా శివప్రసాద్ బహూకరించారు. ఎల్లయ్య, పద్మావతి, సాంబశివయ్యలు పాల్గొన్నారు.

ఎక్స్ పోను విజయవంతం చేయండి

సంబేపల్లె : నవంబర్ 24, 25వ తేదీలలో రాయచోటిలో జరిగే కలామ్స్ విజన్ - 2023 సైంటిఫికల్ ఎక్స్ పోను విజయవంతం చేయాలని హెచ్ఎం నరసింహారెడ్డి కోరారు.

సాకారం కానున్న ప్రజల కల

రాజంపేట టౌన్ : అసంపూర్తిగా ఉన్న ఆర్‌యూబీ పనులు పూర్తయ్యి రాజంపేట ప్రజల కల సాకారం అయ్యే రోజు దగ్గరలోనే ఉందని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. ఆర్‌యూబీ నిర్మాణంలో ఏర్పడిన అడ్డంకులు తొలగించాలని రాయచోటి పర్యటనకు వచ్చిన సీఎం వైఎస్ జగన్‌కు జెడ్పీ చైర్మన్ ఆకేపాటితో కలిసి తెలియజేసినట్టు పేర్కొన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. దీంతో అప్రోచ్‌రోడ్డు నిర్మాణం జరిపి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పోలా స్పష్టం చేశారు.

నైపుణ్యాలను పెంపొందించుకోండి

రాజంపేట టౌన్ : ప్రతి వృత్తిలోను నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సులువుగా అందిపుచ్చుకోవచ్చని స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి తెలిపారు. స్థానిక న్యాక్ శిక్షణా కేంద్రంలో ఎలక్ట్రీషియన్, సీసీ టీవీ, కుట్టు మిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం అజయ్‌రెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

రైల్వేకోడూరు అర్బన్ : యువత ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

అటవీ అమరవీరులకు నివాళి

రాజంపేట : అటవీ అమరవీరులు త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా అటవీ అధికారి వివేక్(ఐఎఫ్ఎస్) అన్నారు. శుక్రవారం రాజంపేటలోని అటవీ శాఖ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అమరవీరుల సేవలను గుర్తుంచుకోవాలన్నారు. అటవీ సంరక్షణ, పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించడంలో అమరవీరులు స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

గాలివీడు : ఉపాధి పనులపై సామాజిక తనిఖీని మండల కేంద్రంలో నిర్వహించారు. ఎంపీపీ కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంలో పీడీ మద్దిలేటి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. పనులలో జరిగిన తేడాలను గుర్తించి రూ.96,723లను రికవరీ చేశారు. ఇందులో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

ఓబులవారిపల్లె : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్ అనుసూయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బొమ్మవరం, బీపీ రాచపల్లి పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు జరిపితే జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.

డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ

రైల్వేకోడూరు అర్బన్ : ఓబనపల్లె ఆర్బీకే వద్ద శుక్రవారం రైతులకు గరుడా కంపెనీ ఆధ్వర్యంలో కిసాన్ డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఐదు మంది రైతులు గ్రూపులుగా ఏర్పడి రూ.10 లక్షలు విలువ చేసే డ్రోన్‌ను 50 శాతం సబ్సిడీతో అందిస్తామన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

పుల్లంపేట : ఎస్‌బీవీడీ సభా హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మురళీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఓబులేశు విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ఓబులవారిపల్లె : కొర్లకుంట గ్రామంలో అంకల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం శ్రీ భూపతి రాయుడు, శ్రీ నీలకంఠేశ్వరస్వామి, నందీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి పూజలలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీతోపాటు అన్నదానం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినీ

ఓబులవారిపల్లె : రాష్ట్రస్థాయి అండర్ - 14 కబడ్డీ పోటీలకు బీపీ రాచపల్లి విద్యార్థినీ హర్షిత ఎంపికైనట్లు శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. రైల్వేకోడూరు హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి హర్షిత ఎంపికైందన్నారు.

నేడు విద్యుత్ బంద్

రాజంపేట రూరల్ : రాజంపేట, పుల్లంపేట, పెనగలూరు మండలాల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం సురేంద్రనాథ్ శుక్రవారం తెలియజేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ

సంబేపల్లె : సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలు అని ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సంబేపల్లెలోని జెడ్పీహెచ్ఎస్‌లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

చెకుముకి పోటీలు

సిద్దవటం/పెనగలూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి పోటీలను నిర్వహించారు. సిద్దవటం మండలం భాకరపేట, పెనగలూరు మండలం చక్రంపేటల్లో జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఈ పోటీలు జరిగాయి. విజేతలు నవంబర్ 30న జరిగే మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని జేవీవీ జిల్లా కోశాధికారి సమీర్‌బాషా తెలిపారు.

నిబంధనలు పాటించాలి

నందలూరు (రాజంపేట) : టపాసుల దుకాణాల యమానులు నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సత్యానందం, ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్, అగ్నిమాపక అధికారి ఎస్.మాబు సుబాన్‌లు పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని టపాసుల దుకాణాల యాజమానులతో వారు సమావేశం నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండండి

ఓబులవారిపల్లె : సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైకోటలో సైబర్ నేరాలు, దొంగతనాలు, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

సమస్యలు పరిష్కరించండి

పెనగలూరు : రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈటమాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బందితో వారు మాట్లాడారు. భూ సమస్యల వచ్చిన అర్జీలను పరిష్కరించాలని కోరారు.

సీఎం దృష్టికి న్యాక్ ఉద్యోగుల సమస్యలు

రాజంపేట టౌన్ : న్యాక్ ఉద్యోగుల సమస్యలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి శుక్రవారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. వైఎస్సార్ జిల్లా పర్యటనను ముగించుకొని సీఎం తిరుగు ప్రయాణం సందర్భంగా కడప విమానాశ్రయంలో న్యాక్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చినట్లు ఆకేపాటి తెలిపారు.

క్రీడా హాస్టల్‌కు ఎంపిక

రాజంపేట టౌన్ : కూచివారిపల్లెకు చెందిన సాయిప్రతాప్ వాలీబాల్ క్రీడాకారుడు యానాంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడా హాస్టల్‌కు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని వాలీబాల్ కోచ్ ఎస్.షామీర్ బాషా శుక్రవారం విలేకరులకు తెలిపాడు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్న సాయిప్రతాప్ క్రీడా హాస్టల్ పరీక్షల్లో ఉత్తీర్ణులై సీటు సాధించారన్నారు.